ప్రజాశక్తి

బుధవారం 8 మార్చి 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



గుంటూరులో నిరసన ప్రదర్శన చేస్తున్న మహిళలు

సమానత్వం కోసం నడక

ఐద్వా ఆధ్వర్యంలో ప్రదర్శనలు 2 లో

చట్టాలను పాటిస్తే బాల్య వివాహాల నివారణ సాధ్యం

మహిళా దినోత్సవంలో గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి 2 లో

పుంజుకుంటున్న నిర్మాణ రంగం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని మార్పు నేపథ్యంలో మందగించిన నిర్మాణ రంగం క్రమంగా పుంజుకుంటోంది. రాజధాని గ్రామాల్లో నిర్మాణ పనులు స్తంభించినా గత ఆరు నెలలుగా ఉమ్మడి గుంటూరు జిల్లాల్లోని ఇతర ప్రాంతాల్లో ఊపందుకుంటున్నాయి. అయితే ఇసుక ధర అధికంగా ఉండటంతో పాటు ఇనుము, ఇతర భవన నిర్మాణ సామగ్రి ధరలు పెరగడం వల్ల నిర్మాణ వ్యయం గణనీయంగా పెరిగింది.



భవనాలు, ఇళ్లు, అపార్టుమెంట్ల నిర్మాణానికి సంబంధించి 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ ఉమ్మడి జిల్లాలో ఐదు వేల మంది వరకు దరఖాస్తు చేశారు. దరఖాస్తులు ఆయా మున్సిపాల్టీల్లో అధికారులకు ఆన్‌లైన్ ద్వారా అందాయి. ఇందులో గుంటూరు నగరంలో అత్యధికంగా 1500 నిర్మాణాలకు అనుమతి కోరారు. మిగతా 2లో



విలేకర్లతో మాట్లాడుతున్న పాశం రామారావు, జంగాల అజయ్‌కుమార్

ఉద్యోగ, ఉపాధ్యాయులపై వేధింపులు ఆపాలి

- వారి సమస్యల పరిష్కారం కోసం 10న ధర్నా
- సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు

పాశం రామారావు, జంగాల అజయ్‌కుమార్

పుంజుకుంటున్న నిర్మాణ రంగం

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపాల్టీల్లో 3490 దరఖాస్తులు అందాయి. ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులకు అనుమతి ఇస్తుండటంతో ఆయా మునిసిపాలిటీల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య గతంలో కంటే తగ్గిందని టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారులు తెలిపారు.

ఇటీవల సిమెంట్ ధరలు పెరగడంతో నిర్మాణాలు కొంత మందగించినా ఒకసారి నిర్మాణం ప్రారంభించిన తరువాత అంచనాలు పెరిగినా వాటిని పూర్తి చేయడానికే నిర్మాణ దారులు ప్రయత్నిస్తుంటారు. గుంటూరు నగరంలో 100 పైగా అపార్టుమెంట్స్‌కు అనుమతి లభించింది. గతంలో నిర్మించిన వాటిల్లో ఐదువేలకు పైగా ప్లాట్స్ ఖాళీగా ఉన్నా ఇంకా నిర్మాణాలకు బిల్డర్లు ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఆదాయ పన్ను భారం నుంచి మినహాయింపు కోసం అపార్టుమెంట్ ప్లాట్ ద్వారా బ్యాంకు రుణం పొందేందుకు చాలామంది ప్రయత్నిస్తున్నారు. బ్యాంకులు రుణాలు ఇస్తామన్నా చాలా మంది అప్పు చేసి ఇంటి నిర్మాణం చేసేందుకు ఆసక్తి కనబర్చడంలేదు. ఆదాయ పన్ను మినహాయింపు కోరే వారు ఎక్కువ మంది బ్యాంకు నుంచి అప్పు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. బ్యాంకుల నిబంధనల వల్ల గత ఆర్థిక సంవత్సరంలో చాలా మంది రుణాలు పొందలేకపోయారు. జిల్లాలోని బ్యాంకులకు నిర్దేశించిన లక్షంలో 50 శాతం మాత్రమే ఇళ్ల నిర్మాణాలకు రుణాలు ఇచ్చారు. మిగతా వారికి రుణం లభించలేదు.

భూమి విలువ గణనీయంగా పెరిగి అపార్టుమెంట్స్, వ్యక్తిగత ఇళ్ల నిర్మాణం అత్యంత కష్టసాధ్యమైంది. నూతనంగా ఏర్పడిన పల్నాడు, బాపట్ల జిల్లాల్లో నిర్మాణ , రియల్ ఎస్టేట్ రంగం వేగం పుంజుకుంటోంది. మంగళగిరి, తెనాలి, బాపట్ల ప్రాంతాల్లో కూడా అపార్టుమెంట్‌ల నిర్మాణం బాగా పెరిగింది. రాజధానిలో మార్పులతో సంబంధం లేకుండా పల్నాడు జిల్లాలో నిర్మాణాలు గణనీయంగా పెరిగాయి. ఉన్నత వర్గాలు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, వ్యాపారులు, ఇతర ప్రాంతాలకు చెందిన వారు గుంటూరులో అపార్టుమెంట్లు, ఇళ్లు నిర్మిస్తున్నారు. అయితే ఎక్కువ ప్రాంతాలకు తాగునీటి వసతి లేక నిర్మాణ దారులు అల్లాడుతున్నారు. బోర్లు వేసినా గుంటూరు నగరంలో ఐదారు వందల అడుగుల లోతులో నిర్మించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఇసుక ధరలు తక్కువగా ఉండటం, రాజధాని వల్ల తమ ప్లాట్‌లకు డిమాండ్ వస్తుందని నిర్మించిన అనేక మంది నాలుగేళ్లుగా ఇబ్బంది పడినా గత ఆరు నెలలుగా క్రమంగా విక్రయాలు పెరిగాయి. అంతేకాకుండా ధరలు కూడా గతంలో కంటే 20 నుంచి 30 శాతం వరకు పెంచారు. జాతీయ రహదారికి ఇరువైపులా మంగళగిరి, తాడేపల్లి, పెదకాకాని మండ´లాల్లోనూ స్థలాలు, ప్లాట్‌ల ధరలు భారీగా పెరిగాయి. రాజధాని ప్రభావం ఎలా ఉన్నా గుంటూరు-విజయవాడ నగరాలు అభివృద్ధి వేగంగా జరుగుతుండటంతో ఈ ప్రాంతంలో నిర్మాణరంగం దూసుకుపోతోంది.

ఆశా కార్యకర్తకు పరామర్శ

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణానికి చెందిన ఆశ వర్కర్ జి.బేబి ఇటీవల తన ఇంటి వద్ద మెట్ల పైనుంచి పడటంతో ఆమె కాలు విరిగి, తలకు బలమైన గాయమైంది. విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతన్న బేబిని మంగళవారం సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.లక్ష్మి, మండల నాయకులు వేముల రేణుక, విశాలాక్షి, కరుణకుమారి పరామర్శించారు. బేబి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

13న దేహదారుఢ్య పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కానిస్టేబుల్ రాత పరీక్షల్లో అర్హత సాధించిన వారికిఈనెల 13న గుంటూరులోని పోలీసు పేరేడ్ గ్రౌండ్స్‌లో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎస్పి ఆరీఫ్ హఫీజ్ తెలిపారు. ఈ పరీక్షలు జరిగే పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ మైదానాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను, సూచనలు తెలియజేశారు.ఏఆర్‌డి ఎస్పి చంద్రశేఖర్, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరసింహారావు తదితరులు ఎస్పి వెంట ఉన్నారు.



మగళగిరి మండలం కాజలో నిరసన ప్రదర్శన



సత్తెనపల్లిలో నిరసన

సమానత్వం కోసం నడక

ఐద్వా ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు

ప్రజాశక్తి - గుంటూరు

మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నా, సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాల్లో వెనక్కు నెట్టబడుతున్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) గుంటూరు జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రామిక మహిళ, ఉద్యోగ, ఉపాధ్యాయ వేదిక ఆధ్వర్యంలో గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి శంకర్ విలాస్ వరకు మంగళవారం సమానత్వం కోసం మహిళా ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ ఇటీవల కాలంలో మహిళలపై దాడులు పెరిగినట్లు ఆక్స్‌ఫామ్ నివేదిక చెబుతోందని, వేధింపులపై ఫిర్యాదు చేసినా వాటిని పోలీసులు సరిగా తీసుకోవడం లేదని అన్నారు. శ్రమలో మహిళలదే ఎక్కువ పాత్రని ఐక్యరాజ్యసమితి చెప్పిందని, అయితే ఈ శ్రమంతా పెద్దపెద్ద పెట్టుబడిదార్లకు చేరుతోందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఉపాధి కరువైందని, ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం నీరుగారుస్తోందని మండిపడ్డారు. దీనికితోడు ధరల పెరుగుదలతో కుటుంబాలు గడవడం కష్టమవుతోందని, ఈ ప్రభావాన్ని మహిళలే ఎక్కువగా మోస్తున్నారని అన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలతో బాలికలు చదువులకు దూరమవుతున్నారని, వీటిపై ప్రశ్నిస్తే ప్రభుత్వాలు నిర్బంధాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. అనంతరం మధుబాల, కుమారినంద మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం లేదని, ఈ బిల్లు దశాబ్దాలుగా పార్లమెంటు గోడలకు వేళ్లాడుతోందని అన్నారు. ఈ అన్యాయాలపై మహిళలంతా ఐక్యంగా గళమెత్తాలని, ఉపాధి, ఉద్యోగ భద్రత కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్‌డి షకిలా బేగం, ఎల్.పార్వతి, సుధారాణి, వాణి, శ్రీదేవి, టి.రాధ. బాజిద్‌బి, కె.పద్మ, రమణ, కల్యాణి, కె.శ్రీదేవి, నేతాజీ, కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు పాల్గొన్నారు

మంగళగిరి రూరల్ :మండలంలోని కాజలో ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన చేశారు. ఐద్వా మండల కార్యదర్శి ఎస్.విజయలక్ష్మి కార్యదర్శి ఎ.విజయలక్ష్మి, నాయకులు బి.కోటేశ్వరి, ఎస్.సుమ, లక్ష్మి, వాణి, ఉమా, అరుణ, దుర్గా, నిర్మల పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి : పట్టణంలోని ఫణిదం చేనేత సొసైటీ వద్ద ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు ఖాళీ సిలిండర్‌తో నిరసన తెలిపారు. ఐద్వా పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణ కార్యదర్శులు జి.రజిని, జి.ఉమశ్రీ మాట్లాడారు. గ్యాస్ ధరలను పెంచిన మోడీ ప్రభుత్వం మహిళలకు మహిళా దినోత్సవం కానుకగా ఇచ్చిందని దుయ్యబట్టారు. మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న అధికార, ప్రతిపక్షాలు సమస్యలను మాత్రం పరిష్కరించడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో కె.రమాదేవి, హను మాయమ్మ, రమణ, రమాదేవి పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులపై వేధింపులు ఆపాలి

- సమస్యల పరిష్కారం కోసం 10న ధర్నా
- సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు

పాశం రామారావు, జంగాల అజయ్‌కుమార్



విలేకర్లతో మాట్లాడుతున్న పాశం రామారావు, జంగాల అజయ్‌కుమార్

ప్రజాశక్తి - గుంటూరు

ఉద్యోగ, ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వం వేధిపు మానుకోవాలని సిపిఎం, సిపిఐ గుంటూరు జిల్లా కార్యదర్శులు పాశం రామారావు, జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించాలని కోరారు. ఈ అంశాలపై 10వ తేదీన సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేయనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు స్థానిక బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. 2019 ఎన్నికల ముందు పాదయాత్ర సందర్భంగా తాను అధికారంలోకి వస్తే సిపిఎస్‌ను రద్దు చేస్తామని జగన్‌మోహన్‌రెడ్డి వాగ్దానం చేసినా తర్వాత మాట తప్పారని, పైగా సమస్యలప పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న ఉద్యోగులపై నిర్బంధం ప్రయోగిస్తున్నారని విమర్శించారు. గత సంవత్సర కాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, డిఎ బకాయిలు చెల్లింపులో జాప్యం, యాప్‌లు, నిబంధలన పేరుతో ఉద్యోగులను తీవ్రమైన మానసిక వత్తిడికి గురిచేస్తూ, కక్షసాధింపు చర్యలకు పూనుకుంటున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఉపాధ్యాయ సంఘం నాయకులకు షోకాజ్ నోటీసులివ్వడం అప్రజాస్వామికమని, వారి ప్రతినిధులను ఎన్నుకునే హక్కు, ప్రచారం చేసుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన పద్ధతులు మార్చుకోవాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి వారి డిమాడ్లను అంగీకరించాలని కోరారు. సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి మాల్యాద్రి, సిపిఎం నాయకులు బి.ముత్యాలరావు పాల్గొన్నారు.


ఎంపికి వినతి పత్రం అందజేస్తున్న సెక్యూరిటీ గార్డులు

ఎయిమ్స్ సెక్యూరిటీ గార్డులను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

ఎయిమ్స్ హాస్పిటల్‌లో గత నాలుగు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్సను 84 మందిని ఏకపక్షంగా యాజమాన్యం తొలగించి అప్రతిష్టను మూటగట్టుకుందని ఆంధ్రప్రదేశ్ సెక్యూరిటీ గార్డ్స్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శేఖర్ బాబు,రమేష్ బాబు సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి అన్నారు. తొలగించిన సెక్యూరిటీ గార్డులను తక్షణమే విధుల్లోకి తీసుకునేలా చూడాలని బాపట్ల ఎంపి నందిగం సురేష్‌ను వారు కోరారు.మంగళవారం ఉద్దండరాయునిపాలెంలోని ఆయన నివాసానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి కోటేశ్వరరావు, పి శివశంకర్,నాయకులు ఎం ఆశీర్వాదం,ఆర్‌వివెంకటేష్,కె బుజ్జి బాబు పాల్గొన్నారు

చట్టాలను పాటిస్తే బాల్యవివాహాల నివారణ సాధ్యం

జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బాల్య వివాహాలు అరికట్టడానికి ప్రభుత్వం చేసిన చట్టాలను ఖచ్చితంగా పాటించినప్పుడే బాల్యవివాహాలు పూర్తిగా నిర్మూలించటం సాధ్యమని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆయన పాల్గొని మాట్లాడుతూ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. 18 ఏళ్ల లోపు బాలికలకు రక్తహీనత ఎక్కువగా వుంటుందని, వీరికి వివాహం చేస్తే హై రిస్క్ డెలివరీ అయి మాత మరణాలు కూడా సంభావిస్తాయన్నారు. బిడ్డలు బరువు తక్కువుగా పుట్టడం లేదా చనిపోవడం జరుగుతుందన్నారు. అందువల్ల బాల్య వివాహాలను అరికట్టాలని, ప్రతి ఒక్కరిని చదివించాలన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ రత్నకుమార్ మాట్లాడుతూ కఠిన చట్టాలు ఉన్న నేరాలు జరుగుతున్నాయని, మహిళలు తమ పట్ల జరిగిన నేరలపై తమ పరువు పోతుందని ఫిర్యాదు చేయడం లేదని, మహిళలు ముందుకు వచ్చి ధైర్యంగా ఫిర్యాదు చేస్తే నేరస్తులను శిక్షించడం జరుగుతుందన్నారు. మహిళలు పదే పదే పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదని, పోలీసులే స్టేట్ మెంట్ కోసం మీ ఇంటి వద్దకే వస్తారన్నారు.బాల్య వివాహ నిరోధక చట్టంపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు, సిడిపిఓలు, బాల్య వివాహ నిరోధక అధికారిణిలతో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ రత్నకుమార్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ ప్రమీల, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి. పద్మావతిలు, అధికారలు పాల్గొన్నారు.

డీఆర్‌సి సమావేశ మందిరంలో ..

లింగ బేధం లేని సమాజం ఏర్పాటుకు, స్త్రీలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కలక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో కలక్టరేట్ కార్యాలయ మహిళా సిబ్బందితో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్ర శేఖర రావు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పాటల పోటీలలో పాల్గొని మొదటి బహుమతి గెలుపొందిన స్వీపర్ బాజీమ్మా, రెండో బహుమతి పొందిన డిప్యూటీ తహశీల్దార్ జానకి, మూడో బహుమతి పొందిన మాణిక్య వల్లికి మెమొంటోలు అందించారు. జిల్లా కలక్టరేట్ మహిళా ఉద్యోగులతో తీసిన ఫోటోను సంయుక్త కలెక్టర్‌కు జిల్లా కలెక్టర్ అందించారు. జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్ర శేఖర రావు, గుంటూరు ఆర్డిఓ ప్రభాకర రెడ్డి, జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్, కలక్టరేట్ ఏ.ఓ పూర్ణచంద్ర రావు, హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు సిద్దార్థ, పర్యవేక్షకులు శివనారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

లింగ వివక్షతను రూపుమాపుదాం

ప్రజాశక్తి-నరసరావుపేట

సుస్థిరమైన రేపటి కోసం, నేడు లింగ వివక్షత సమానత్వం సాధించడానికి మహిళా లోకం నడుంబిగించాలని యూటిఎఫ్ పల్నాడు జిల్లా సహాధ్యక్షురాలు ఎ.బాగేశ్వరిదేవి అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట యూటీఎఫ్ పల్నాడు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బాగేశ్వరి దేవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాగేశ్వరి దేవి మాట్లాడుతూ మహిళలకు సామాజిక ఆర్థిక సాంస్కృతిక రాజకీయ రంగాల్లో సమాన భాగస్వామ్యాన్ని ప్రోత్స హించాలన్న లక్ష్యంగా మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో యూటి ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉషా శౌరిరాణి, కార్మెల్ మేరీ, పద్మావతి, రాఘవమ్మ, రాజ్యలక్ష్మి, ధనలక్ష్మి, మహబూబ్, కళ్యాణి తదితర మహిళా ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



మ్యూజికల్ చైర్ ఆడుతున్న అంగన్వాడి కార్యకర్తలు

ప్రజాశక్తి-వినుకొండ

వినుకొండ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణలో అంతర్జా తీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ఏ.తౌషిద్ హుస్సేన్ మాట్లాడుతూ మహిళలను గౌరవించాలని, పురుషునితో సమానంగా చూడా లని అన్నారు. మహిళా సిబ్బందిని ఘనంగా సత్క రించారు ఈ కార్యక్రమానికి బార్ అసో సియేషన్ ప్రెసిడెంట్ ఆర్.సామ్రాజ్యం, అంజనీదేవి, లక్ష్మి , శివకుమారి, రెడ్డి నాగ పద్మ లను న్యాయమూర్తి చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పి వి రమణారెడ్డి, కె.చెన్నకేశవరెడ్డి, పి .గౌస్ మొహిద్దీన్ ఖాన్, కోర్టు సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది,జైలు సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండలంలోని చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి)లో మహిళా దినోత్సవం వేడుకలను ఆరోగ్య విస్త రణాధికారి శిఖా శాంసన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులకు తాడులాగుడు, పాటల పోటీలు, క్యాట్ వాకింగ్, డ్రెస్ కాంపి టీషన్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహు మతులు అందజేశారు.

ప్రజాశక్తి-ఈపూరు

మహిళలు ప్రభుత్వం అందజేస్తున్న పథ కాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఎంపిడిఒ ఎ.ఉషాకిరణ్ అన్నారు. మహిళల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి బి అరుణ ఆదేశాల మేరకు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్ ఆటల పోటీ లను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. సర్పంచ్ పి.చెంచయ్య, అంగన్వాడి సూపర్‌వైజర్లు కె. చిన్నమ్మాయి,కె.రాజలక్ష్మి, వైసిపి నాయకులు శాఖమూరి బుచ్చయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యూటిఎఫ్ పల్నాడు జిల్లా సహాధ్యక్షురాలు బాగేశ్వరి దేవి

ప్రజాశక్తి-మాచర్ల

ప్రస్తుత సమాజంలో మహిళలు ఇంట, బయట, పని ప్రదేశాలలో ఎదురు ఆవుతున్న సమస్యలను ఎదుర్కోనేందుకు వారి కోసం ఉన్న చట్టాల పట్ల అవగాహన అవసరమని న్యాయమూర్తి ఎన్.శారద అన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకోని న్యాయ సేవాధికార సంస్థ, జాతీయ మహిళా కమిషన్ సౌజన్యంతో మహిళలకు సంబంధించిన పలు చట్టాలపై న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం కమిషనర్ ఇవి రమణబాబు మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గట్ల సత్యనారాయణరెడ్డి, బాలజోజి, రామ్‌నాయక్ తదితరులు పాల్గోని గృహ హింస చట్టం, మనోవర్తి చట్టం తదితర చట్టాలను వివరించారు. కార్యక్రమంలో మెప్మా మేనేజరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



వినుకొండలో..



బెల్లంకొండలో..



మాట్లాడుతున్న న్యాయమూర్తి ఎన్ శారద



పూరి ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-పెదనందిపాడు

మండల కేంద్రంలోని రెండవ వార్డులో పూరిల్లు దగ్ధమైంది. ఆ వార్డులో నివసిస్తున్న మహిళ పులి అంకమ్మకు సంబంధించిన పూరింటిలో మంగళ వారం ఉదయం పది గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ సంభవించింది. దీంతో, ఆ ఇంట్లోని గ్యాస్ సిలిండర్‌కు మంటలు వ్యాపించడంతో భారీ శబ్దంతో పేలింది. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ప్రయో జనం లేకుండా పోయింది. చిలకలూరిపేట నుంచి ఫైర్ ఇంజన్ వచ్చే లోపే ఇల్లు పూర్తిగా దగ్ధమైపోయింది. కూలి పనులు చేసుకుని జీవనం సాగించే తాము, ఈ అగ్ని ప్రమాదం వల్ల కట్టుబట్టలతో మిగిలాల్సి వచ్చిందని బాధి తులు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకొని నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో ఆ ఇంట్లో ఎవరూ లేక పోవడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు,

రెండు కార్లు ఢీ- ఒకరికి గాయాలు



ప్రజాశక్తి-సత్తెనపల్లి

రెండు కార్లు ఢీకొని ఒకరికి స్వల్ప గాయాలైన సంఘటన సత్తెనపల్లి పట్టణం హోలీ ఫ్యామిలీ స్కూల్ వద్ద మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. క్షతగాత్రులను స్థానిక ప్రభు త్వాసుపత్రికి తరలించారు. రెండు కార్లకు ముందు భాగాలు దెబ్బతిన్నాయి. నిరంతరం ప్రధాన రహదారిలో విపరీతమైన రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో,ఉదయం వేళ,సాయంత్రం వేళలో స్కూల్ కి వచ్చే వారు,వెళ్ళే వారు ఎంతో మంది రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్స్ గానీ,రహదారికి సంబంధించిన సూచికలు కానీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తమిళనాడుకు చెందిన ఒక సాధువు శివనందం రాజేంద్రన్ కొత్తపేట ప్రాంతంలో గంజాయి విక్రయిస్తుండగా మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుని వద్ద నుంచి రూ.25 వేల విలువైన కిలో 300 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఒరిస్సా నుంచి గుంటూరు వచ్చి స్థానిక రైల్వే స్టేషన్ వద్ద యువకులకు విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు నిఘా విధించారు. పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకోగా అతని వద్ద గంజాయిని గుర్తించామని కొత్తపేట సిఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న వైసిపి : టిడిపి

ప్రజాశక్తి-నరసరావుపేట

టిడిపిలో కీలకంగా వ్యవహరిస్తున్న నాయకులు, కార్యకర్తలపై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేధించడమే కాకుండా వారిని హతమారుస్తోందని, హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోందనిటిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు, టిడిపి నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ధ్వజమెత్తారు. ఈపూరు మండలం ఇనుమెళ్ళలో ఇటీవల వైసిపి వర్గీయుల దాడిలో గాయపడి నరసరావుపేట ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మూడేళ్ల చిన్నారి లక్ష్మీ పూర్ణిమను మంగళవారం వారు పరామర్శించారు. చిన్నారి ఆరోగ్య



పరిస్థితి గురించి తల్లితండ్రులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం హాస్పిటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవి ఆంజనేయులు మాట్లాడుతూ మూడేళ్ల చిన్నారిపై దాడి దుర్మార్గమన్నారు. నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి దోషులను శిక్షించాల్సిన పోలీసులు, బాధితులపైనే కేసులు పెట్టడం మంచి సాంప్రదాయ కాదన్నారు. చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఇటీవల పల్నాడు జిల్లాలో టిడిపి వర్గీయులపై జరుగుతున్న దాడులపై జిల్లా ఎస్పీ స్పందించి బాధితులకు తగు న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఇటీవల వైసిపి వర్గీయుల దాడిలో గాయపడి అక్రమ కేసులలో ఇరుక్కుని నరసరావుపేట సబ్ జైలులో శిక్ష అనుభవిస్తున్న కేసానుపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులను కార్యకర్తలను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కోసూరి వీరరాఘవులు, టీడీపి సీనియర్ నాయకుల పాల్గొన్నారు.



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	:	1,10,256
మిర్చి ఎగుమతి	:	1,07,643
మిర్చి నిల్వ	:	78,674

మిర్చి ధరలు

రూపాయలలో

334	9,000 - 23,000
నెం.5	8,000 - 23,000
273	14,000 - 22,500
341	8,500 - 23,500
4884	17,500 - 20,000
సూపర్ 10	19,000 - 20,800
నాన్ ఎసి	
తేజ	8,500 - 22,400
బడిగి	13,000 - 26,000
దేవనూరు డీలక్స్	13,500 - 24,000
తాలుకాయలు	7,000 - 13,500

మహిళలతోనే ఆరోగ్యవంతమైన సమాజం



అనేక రంగాల్లో మహిళలు తమ శక్తి సామర్ధ్యాలను నిరూపించుకుంటున్నా వారిపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలు సమాజానికే తలవంపు. వీటిని నివారించడానికంటూ రాష్ట్ర ప్రభుత్వం దిశ చట్టం తెచ్చినా దాని అమలుకు సరైన ప్రణాళిక లేకపోవడం అవగాహన రాహిత్యమే. మహిళల రక్షణ కోసం ఇప్పటికే ఉన్న పోక్సో, నిర్భయ చట్టాల అమలుకు ప్రత్యేకమైన కోర్టులు, వ్యవస్థలు లేకపోవడంలోనూ జాప్యం నెలకొంది. మహిళలను మంత్రులను చేస్తున్నా వారికి సరైన అధికారాలు ఇవ్వకుండా కేవలం ఆ పదవులను అలంకారప్రాయం చేయడం వల్ల ఉపయోగం ఉండదు. మహిళలకు అన్ని రంగాల్లో సరైన ప్రాతినిధ్యం, అధికారులు కూడా ఇస్తే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలరు. మహిళలపై దాడులు జరిగితే అందుకు పాల్పడిన వారిని వెంటనే అదుపులోకి తీసుకుని వేగంగా విచారణ చేసి శిక్షించే వ్యవస్థలను రూపొందించాలి. మహిళలపట్ల సమాజమూ సమ, గౌరవ భావంతో మెలగాలి. అప్పుడే మహిళలు తమ శక్తిని దేశం కోసం ఉపయోగించే వీలు కలుగుతుంది. ఇలాంటి వాతావరణం కల్పించకుంటే భావితరాలకు అది పెద్ద నష్టం చేస్తుంది. ఇలాంటి పరిస్థితులను ఎదురొడ్డి నిలవడానికి మహిళలు సైతం పట్టుదలతో ముందుకు సాగాలి. అవరోధాలను తొలగించుకుంటూ తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలి. అందుకు మహిళా దినోత్సవం స్ఫూర్తి కావాలి.

నామా ఉదయశ్రీ, ప్రముఖ న్యాయవాది, నరసరావుపేట.

స్త్రీ విద్యతో సమాజాభ్యున్నతి



విద్యావంతురాలైన స్త్రీ తనపిల్లలనూ విద్యా వేత్తలుగా తీర్చిదిద్ది దేశానికి అందిస్తుంది. ఇప్పుడు లభిస్తున్న కొద్దిపాటి ప్రోత్సాహంతోనే స్త్రీలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. ఎన్నో కష్ట నష్టాలను పట్టుదలతో ఎదుర్కొని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్న మహిళలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. సరోజిని నాయుడు, ఇందిరాగాంధీ, ఝాన్సీ లక్ష్మీభాయి, మదర్ థెరిస్సా, పిటి ఉష, కరణం మల్లీశ్వరీ, కిరణ్ బేడీ, అరుంధతిరాయ్, సానియా మీర్జా, పివి సింధు ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో స్త్రీలు విజేతలుగా మనకు కనిపిస్తారు. దీనికి ముఖ్యకారణం తొలుత చదువేనని అందరూ గుర్తించాలి. స్త్రీ విద్యను ప్రోత్సహించి వారు స్వశక్తితో నిలబడే స్వతంత్రురాలిగా తయారు చేయాలి. మన విద్యా ప్రమాణాల్లో మార్పులు తెచ్చి విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా ఉత్తమ పౌరులను రూపుదిద్దుకోవాల్సిన అవసరం ఉంది. లింగ భేదాలను రూపుమాపి అందరికీ సమాన అవకాశాలు కల్పించినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తుంది. ఈ దిశలో ముందకు సాగేందుకు మహిళా దినోత్సవం స్ఫూర్తి కావాలి.

ఐవి నాగమణి, హెచ్ఎం, జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల, మాచర్ల.

జగన్ పాలనలో మహిళలకు ప్రాధాన్యం



ప్రజాశక్తి - మంగళగిరి

జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇస్తున్నారని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రజాశక్తితో ఆమె మాట్లాడారు. మంగళగిరి నియోజకవర్గంలోనూ ఇదేవిధంగా మహిళలకు ప్రాధాన్యం ఉందని, మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్‌గా తనతోపాటు మిగతా డైరెక్టర్లందరూ మహిళలేనని చెప్పారు. ఇందుకు ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి చొరవ కారణమని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించ టానికి అవసరమైన సహాయ సహకారాలు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తోం దన్న ఆమె మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సుభాకాంక్షలు తెలిపారు.

చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి : కాంద్రు కమల



ప్రజాశక్తి - మంగళగిరి

చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు కాంద్రు కమల అన్నారు. ఈ బిల్లును 30 ఏళ్లుగా ఆమోదించకుండా పాలక పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. ఓబీసీ మహిళలకు 50 శాతం మహిళా రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళల రక్షణకు అనేక చట్టాలు చేస్తున్నా సరిగా అమలు కావడం లేదని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా వివక్ష తప్పడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. మహిళలు ఆర్థికాభ్యున్నతి సాధించడానికి ప్రత్యేక రుణ సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలని కోరారు. మహిళలు జీవితంలో రాణించడానికి చదువు ముఖ్యమని, ఆడపిల్లల్ని చదువులో తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు.

స్త్రీని సమాజం గుర్తించాలి

డాక్టర్ పి.విజయ, న్యూరాలజిస్టు, లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, గుంటూరు



సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలను సమాజం గుర్తించాలి. పురుషుల జీవితాల్లో మహిళలదే ముఖ్యపాత్ర. మొదట తల్లిగా, చెల్లిగా, కూతరుగా అనేక రకాలుగా సమాజంలోనే కాకుండా కుటుంబంలోనూ స్త్రీలది చాలా ముఖ్యమైన పాత్ర. కొంతమంది పురుషుల్లో లేని నైపుణ్యాలు సైతం స్త్రీలల్లో మనం గమనిచొచ్చు. డాక్టర్లు, సైంటిస్టులు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, సామాజిక సేవకులు, శాస్త్రీయ జ్ఞాన కలిగిన వారు మహిళలు అనేక మంది ఉన్నారు. కూతురు పుడితే నష్టం, అరిష్టం అనే స్థితి నుండి కూతురే పుట్టాలి అని కోరుకునే స్థాయికి మహిళలు ఎదిగారు. వారిని సమాజం గుర్తించడం తోపాటు స్త్రీ ఔన్న త్యాన్ని గౌరవించాలి. అన్ని రంగాల్లో స్త్రీలకు సమాన అవకాశాలు ఇచ్చి వారు ఉన్నతంగా ఎదగడానికి సహకరించాలి. గతం కంటే నేడు స్త్రీకి గౌరవం పెరిగింది. స్త్రీలు సమర్థవంతంగా సేవలు అందిస్తున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా ఇప్పుడు ఒక మహిళ ఉన్నారనే విషయం మనం గుర్తించాలి. అంతరిక్షంలోకి మహిళలు వెళ్తున్నారు. నాసా వంటి అంతరిక్ష సంస్థలో మహిళలు కీలకంగా పని చేస్తున్నారు. అయితే ఇది మరింత పెరగాలి. అనేక కీలక బాధ్యతల్లోకి మహిళలు రావాలి. విద్యావంతులుగా ఎదగాలి. స్త్రీవిద్యతోనే దేశ ప్రగతి ముడిపడి ఉంది. ఎన్నో బాధ్యతలు మోస్తున్న మహిళలు తమ ఆరోగ్యంపైనా జాగ్రత్తలు వహిస్తూ సమాజానికి మరింతగా సేవలు అందించాలి. వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

అంగన్వాడీలను వేధింపులకు గురిచేయొద్దు

అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి -నరసరావుపేట

అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేస్తామంటూ ప్రకటనలకే పరిమితమైన ప్రభుత్వం అధికారుల తనిఖీల పేరుతో అంగన్వాడీలను వేధింపులకు గురిచేసే బదులు మరిన్ని సలహాలు సూచనలు ఇవ్వాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి అన్నారు. స్థానిక కోటప్పకొండ రోడ్డు లోని విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలపై మధ్యాహ్న భోజన కార్మికులపై అధికారులు, రాజకీయ నాయకుల వేథింపులు ఆపాలని డిమాండ్ చేశారు. బిల్లులు ఇవ్వకుండా మూడు నెలల నుండి జీతాలు ఇవ్వకుండా అద్దెలు చెల్లించకుండా వేథించడమే కాకుండా యాప్ లో ఫోటోలు పెట్టాలని వేధిస్తున్నారని అన్నారు. సరైన ట్యాబ్ లు ఇవ్వకపోవ డంతో సర్వర్ సక్రమంగా లేక ఫోటోలు అప్లోడ్ అవ్వని నేపథ్యంలో పని చేయడం లేదని ఒత్తిడి చేయడం తగదని అన్నారు. అంగన్వాడి వ్యవస్థలో 40 ఏళ్ల నుండి 50 ఏళ్ల వయసు పైబడిన వారు పని చేస్తున్నారని ఒత్తిడి తట్టుకోలేక అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. 2017 నుండి పెండింగ్ లో ఉన్న టి.ఎ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. 3 నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంగన్వాడీలలో సగం మందికి మహిళలకు పైగా ఒంటరి మహి ళలు ఉన్నారని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వకుండా వేతనాలు ఇవ్వ కుం డా ఎలా బతకాలని ప్రశ్నించారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివ కుమారి మాట్లాడుతూ గ్రామాలలో అంగన్వాడీలపై వేధింపులు ఆపకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. అంగన్వాడిల పట్ల నిర్లక్ష్య ధోరణి మారకపోతే ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న జి.మల్లీశ్వరి, డి.శివకుమారి

గుండెపోటుతో విద్యార్థి మృతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట



పట్టణ పరిధిలోని పసుమర్రుకు చెం దిన విద్యార్థి పఠాన్ ఫిరోజ్ (17) గుండెపోటుతో మృతి చెందాడు. మంగళవారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల ప్రాంతంలో ఫిరోజ్‌కు గుండెపోటుకు గురయ్యాడు. స్థానిక శ్రీ చైతన్య బాయ్స్ క్యాంపస్‌లో ఫిరోజ్ ఇంటర్మీడియట్ మొదటి సం వత్సరం చదువుతున్నట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం రాత్రి ఎప్పటిలాగే భోజనం చేసి నిద్రించాడని, అతనికి తెల్లవారుజామున గుండెపోటు రావడంతో తల్లిని నిద్ర లేపాడు. పట్ట ణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లేటప్పటికే అతను చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఫిరోజ్ తల్లి దండ్రులు పఠాన్ నజీర్ బాషా, మస్తాన్ బికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. తండ్రి ఇటీవలే దుబాయి నుంచి తిరిగి వచ్చారు. ఈ నెల15 నుంచి ప్రథమ సంవత్సరం ఇంటర్మీ డియట్ పరీక్షలు ఉండటంతో, అతను చదువుతూ ఇంటి వద్దే ఉంటున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఫిరోజ్ మృతి వార్త తెలుసుకున్న స్థానిక వైసిపి నాయకులు, అతనికి నివా ళులర్పించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

రైసుమిల్లును సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

అందుబాటులో ఉన్న వివిధ వృత్తిపరమైన అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా మాదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం స్థానిక సప్తగిరి రైస్ మిల్లును సందర్శించారు. లెర్నట్ స్కిల్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.



సిమెంట్ రోడ్లకు ఎంపీ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని గారపాడులో సిమెంట్ రోడ్లను నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు మంగళవారం ప్రారంభించారు. రూ.20 లక్షల తో మూడు సిమెంట్ రోడ్ల నిర్మించారు. కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు భార్య వసంతకుమారి, క్రోసూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ ఈదా సాంబిరెడ్డి, పెదకూరపాడు జడ్పిటిసి కంకణాల స్వర్ణకుమారి శివాజీ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్ జంగా పరామర్శ

ప్రజాశక్తి- దాచేపల్లి

మండలంలోని కేసానుపల్లిలో పక్షవాతంతో బాధపడుతున్న గ్రామ వైసిపి కన్వీనర్ మోమిన్ నాగులమీరా తండ్రిని వైసిపి రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు, శాసనమండలి ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి మంగళవారం పరామర్శించారు. అవసరమైతే ఆయనకు వైద్య అవసరాల కోసం తానున్నానని వారికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిటిసి దాసు , ఎన్. రామారావు, బి.రామయ్య, బి.శీను, కౌన్సిలర్ షరీఫ్, మాజీ ఎంపిపి ఎ.శేషగిరిరావు, మాజీ జెడ్పిటిసి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్ రెడ్డి

అవినీతి అధికారి సిడిపిఒను సస్పెండ్ చేయండి

ప్రజాశక్తి - వినుకొండ

అవినీతి అధికారిని ప్రోత్సహిస్తూ, రాజకీయ ఒత్తిళ్లతో అంగన్వాడీ కార్యకర్తను అధికారులు విధుల నుండి తొలగించడం అన్యాయమని, వేల్పూరు అంగన్వాడీ కార్యకర్త ఎస్.నారాయణమ్మను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పుతుంబాక వెంకటపతి భవన్‌లో జరిగిన సమావేశంలో హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ శావల్యాపురం మండలంలోని వేల్పూరు అంగన్వాడి కార్యకర్త నారాయణమ్మను, అదే గ్రామానికి చెందిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు రాజకీయ కారణాలతో ఆమెను తొలగించడం దారుణ మన్నారు. గత ఇరవై ఏళ్లుగా ఎటువంటి రిమార్కులు లేకుండా నారా యణమ్మ పనిచేస్తోందని చెప్పారు. నారాయణమ్మను మోసం చేసి, అన్యాయం చేసిన సిడిపిఒ అనురాధపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, సెలవుపై వెళ్లిన అంగన్వాడీ కార్యకర్తను విధులు నుండి తొలగించడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిఃపారు. సిడిపిఒను విధుల నుండి తొల గించి, సెలవుపై వెళ్లిన అంగన్వాడీ కార్య కర్త నారాయణమ్మను యథావిధిగా పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకూ ఆమెకు సిఐటియు అండగా నిలిచి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. సమావేశంలో సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాట్లాడుతున్న గుంటూరు విజయ్ కుమార్

ఆదర్శ కమ్యూనిస్టు సైదాకు నివాళి

ప్రజాశక్తి-నరసరావుపేట

ఆదర్శ కమ్యూనిస్టు సైదా ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో మంగళవారం సైదా 11వ వర్ధంతి సభ జరిగింది. సిపిఎం సీనియర్ నాయకులు కామినేని రామారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ సిపిఎం పునర్నిర్మాణంలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ముఖ్యంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ బలోపేతం చేయడంతో పాటు కార్మిక వర్గ అభివృద్ధికి,ప్రజలకు అండగా నిలిచి పట్టణంలో పేదలకు ఇళ్ల స్థలాలు విషయంలో పోరాటం చేసి బాపనయ్య నగర్ ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రపంచీకరణతో సమాజంలో అనేక మార్పులు సంభవించాయని ఆ మార్పులను కార్మిక వర్గ దృక్పథంతో అర్థం చేసుకొని శ్రామికులు,కర్షకులు ఐక్యంగా ఉండి ముందుకు తీసుకెళ్లాలన్నారు. సిపిఎం నాయకులు ఏపూరి గోపాలరావు, దరు వూరి సుబ్బారావు, ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ బుడే, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి శివ కుమారి, జి మల్లేశ్వరి, ఏవికె దుర్గారావు, సిపిఎం పట్టణ కార్యదర్శి సిలార్ మసూద్, సరికొండ వెంకటేశ్వరరాజు, ఈవూరి మస్తాన్‌రెడ్డి, డి సుభాష్ చంద్రబోస్, శ్రీను నాయక్, మస్తాన్‌వలి, రబ్బాని, సాదు వెంకాయమ్మ, రాము, నాగేశ్వరరావు, నాగమ్మ, ఫాతిమా, సుభాని తదితరులు పాల్గొన్నారు.

సమన్వయకర్తలు, గృహసారథుల సమావేశం

ప్రజాశక్తి-ముప్పాళ్ల



మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

ప్రభుత్వం పారదర్శకంగా సంక్షేమం అందిస్తోందని, నియోజ కవర్గంలోనూ గర్వంగా చెప్పుకునేలా పరిపాలన అందిస్తున్నామని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. లంకెలకూరపాడులో నార్నెపాడు, పలుదేవర్లపాడు, చాగంటివారిపాలెం, ముప్పాళ్ళ, గోళ్ళపాడు, కుందురువారిపాలెం సచివాలయ సమన్వయకర్తలు, గృహసారథులు సమావేశం మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అంబటి రాంబాబు మాట్లాడుతూ సమిష్టిగా, చిత్తశుద్ధితో పనిచేయాలని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు, న్యాయం జరుగుతుందని చెప్పారు. ఇకపై తరచుగా వారితో సమావేశాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

పారంభమైన సాగరమాత మహోత్సవాలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్



విజయపురిసౌత్‌లోని సాగరమాత మహోత్సవాలు ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల సందర్భంగా ఆల యాలను, జపమాల క్షేత్రాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి సందర్శకులు భారీగా తరలివచ్చారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు కెపి చారి, కొప్పునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. సమృద్ధి ఫౌండేషన్, స్థానిక కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు.

కెసిపిలో భద్రతా చర్యలు అభినందనీయం

చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-మాచర్ల



గడిచిన రెండేళ్లలో కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవడం అభినందనీయమని చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎంవి శివకుమార్‌రెడ్డి కొనియాడారు. జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా కెసిపి ఫ్యాక్టరీ ఆవరణలో మంగళవారం జరిగిన కార్యక్రమానికి శివకుమర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అధికారులు కార్మికులు సమన్వయం చేసుకుంటూ పని ప్రదేశాలలో కంకణబద్దులై పని చేయటం వలనే ఇటువంటి ఫలితాలు వస్తాయని అన్నారు. కార్మికుడు ఇంటి వద్ద నుండి బయలుదేరే సమయం నుండి మిగతా సమస్యలను వదిలి చేయవలసిన విధి నిర్వహణపై నిమగ్నమై పని చేయాలన్నారు. కుటుంబ సభ్యుల సహకారం కూడ ఉంటేనే డ్యూటీకి వెళ్ళిన వారు క్షేమంగా ఇంటికి వస్తారని వివరించారు. జనరల్ మేనేజర్ చౌదరి మాట్లాడుతూ పని ప్రదేశాలలో సాంకేతిక సమస్యల పట్ల పని చేసే విధానం పట్ల ఏమాత్రమూ నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవటం వలన మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కెసిపి అధికారులు ఎం.శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, రమణ, యూనియన్ నాయకులు నారాయణ, శివయ్య పాల్గొన్నారు.

వీరయ్య మాస్టారికు నివాళి

ప్రజాశక్తి - నూజెండ్ల : స్థానిక జెడ్‌పి పాఠశాల ఎస్‌ఎంసి ఛైరన్‌గా పనిచేసిన గంగినేని వీరయ్య మాస్టారు సోమవారం మృతి చెందగా పాఠశాలలో ఆయన చిత్రపటానికి మంగళవారం పూలమాలలేసి నివాళులర్పించారు. హెచ్ఎం అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ పాఠశాలలకు ఆయన సొంత ఖర్చులతో గ్రంథాలయం గది నిర్మాణము, డిజిటల్ తరగతులు ఏర్పాటు వంటి ఎన్నో పనులు ఆయన చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పిఎంసి ఛైర్మన్ వంగూరు ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
బుధవారం 8 మార్చి 2023

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు :మహిళల్లోనే వైవిధ్యమైన నాయకత్వ లక్షణాలు ఉంటాయని గుంటూరులోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరిండెంట్ ఎన్.అన్నపూర్ణ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మంగళవారం ఉమెన్ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బీ.కరుణతో కలిసిఈ సందర్భంగా మేనేజ్‌మెంట్ స్టడీస్ డిపార్ట్ మెంట్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ మీద రూపొందించిన ప్రత్యేకమైన "మనోజ్ఞ" మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ పాల్గొన్నారు.

టిజెపిఎస్ కళాశాలలో..

స్థానిక టిజెపిఎస్ కళాశాలలో మంగళవారం మహిళా విభాగం వారి ఆధ్వర్యంలో "అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని "పురస్కరించుకొని మహిళలు -ముందస్తు సవాళ్లు అనే అంశం పై కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ. ఏ.బి.పి. మనోహర్ ప్రసంగించారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ప్రముఖ న్యాయవాది (ఆంధ్ర ప్రదేశ్ హైకోర్ట్) శ్రీమతి అనురాధ నాయుడు మాట్లాడుతూ ఈరోజులలో అన్ని పరిస్థితితులను తట్టుకుని మహిళలు అన్ని రంగాలలో రానించడంఎంతో సంతోషమని చెప్పారు. మరొక అతిథిగా విచ్చేసిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్.వి.రమ్య మాట్లాడుతూ మహిళలు శారీరకంగా ఎదురయ్యే సమస్యలు-పరిస్కారాలు గురించి విశ్లేషణ చేశారు.కళాశాల మహిళా అధ్యాపకులకు ప్రిన్సిపాల్ సన్మానం చేశారు. కార్యక్రమంలో పి.జి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. యస్. అనితాదేవి, మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి. కె.కవిత, జమద్ బేగం, శ్రీమతి. జ్యోతి, శ్రీమతి, జయ శైలజ, శ్రీమతి. శశికళ, మహిళా అధ్యాపకురాళ్లు, విద్యార్థినీలు పాల్గొన్నారు

లోటస్ హాస్పిటల్‌లో నేడు ఉచితంగా ఓపీ సేవలు

గుంటూరు:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్‌రోడ్డులోని లోటస్ హాస్పిటల్స్‌లో బుధవారం మహిలలకు ఉచిత ఓపీ సేవలు అందిస్తామని నిర్వాహకులు డాక్టర్ జెడ్. శ్యామలబాయి, డాక్టర్ కె.వర్షారెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామని, మొదటి వంద మందికి మందులు కూడా ఉచితంగా ఇస్తామని తెలిపారు. నెలసరి సమస్యలు, గర్భాశయ సబంధిత వ్యాధులు, సంతానలేమి, పిసిఒడి (నీటి బుడగలు), గర్భిణులకు అవసరమైన కౌన్సిలింగ్, సలహాలు ఇస్తామని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళలకు ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

మంగళగిరి రూరల్ :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎపీఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మహిళా వికాస వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. 7వ తేదీ నుంచి 13వ తేదీ వరకూ గ్రామీణ మహిళలకు ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ప్రారంభించారు. మంగళగిరి ఎయిమ్స్, ఐజీకార్ (కల్పాకం) సహకారంతో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ నిర్వహిస్తోంది. విజయవాడ ఆడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పల్లా వెంకట రత్నం, ఐజీకార్ రామ్స్ హెడ్ డాక్టర్ మేనకలు ముఖ్య అతిథులుగా విచ్చేసి మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీరాజ్యం, కో కన్వీనర్. డాక్టర్



ఏపి ఎస్ఆర్ఎంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న పి. వెంకటరత్నం

కేపి సునీత, డైరెక్టర్లు అనిల్ నిగమ్, అనూప్ సూర్యవంశీ, సీఎఫ్‌వో సుమ, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మణరావు పాల్గొన్నారు.**దుగ్గిరాల:** మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని స్థానిక తహశీల్దార్ కే. మల్లేశ్వరి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో జరిగిన మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్వాతంత్ర సమరంలో ఝాన్సీ లక్ష్మీబాయి సరోజినీ నాయుడు లాంటి వారు పాల్గొని మహిళ స్వాతంత్ర్యానికి నాంది పలికారన్నారు. అనంతరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని భారతి దేవి ఆమెను శాలువతో సత్కరించారు. **మేడికొండూరు :** మండలంలోని విషదల అడ్డరోడ్డు వద్ద గల ఎన్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కోటా శ్రీనివాస్ మాట్లాడుతూ పలు రంగాలలో మహిళలు సాధించిన విజయాలను విద్యార్థులకు వివరించారు. అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.**తెనాలి:**మిలీనియం మహిళా యునెస్కో క్లబ్ ఆధ్వర్యంలో గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాల్లో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదానశీం, హ్యాపి హాస్పిటల్ అధినేత డాక్టర్ పవని ప్రియాంక, రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా కార్యదర్శి ఎం.బానుమతి, ప్రముఖ గోల్డ్ వ్యాపారి పెనుగొండ ప్రమీలా రాణిలను ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు చేతులమీదుగా సత్కారాలు పొందారు. క్లబ్ సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

అంగన్వాడీల జీతాలను చెల్లించాలి: సిఐటియు

ప్రజాశక్తి - గుంటూరు

అంగన్వాడీలకు నెలల తరబడి జీతాలు, ఇతర బిల్లులు చెల్లించకపోవడం వారిని ఆర్థికంగా మానసికంగా ప్రభుత్వం కుంగదీస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.లక్ష్మీనారాయణ వై. నేతాజీ అన్నారు. పది నిమిషాలు ఆలస్యంగా వస్తే ఆబ్సెంట్ వేస్తామని చెప్పే ప్రభుత్వం మూడు నెలల పాటు జీతాలు చెల్లించకపోతే అంగన్వాడీల కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. వంట చేసి పెట్టేందుకు అవసరమైన కాండమెంట్స్ డబ్బు, సెంటర్ అద్దెల బకాయిలు నెలల తరబడి పెండింగ్‌లో ఉండడం అంగన్వాడీలను అప్పుల పాలు చేస్తున్నదని అన్నారు. తక్షణమే అంగన్వాడీలకు డిసెంబర్ నుండి బకాయి ఉన్న జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే అంగన్వాడీలు ఇతర ఉద్యోగ కార్మిక సంఘాల సహకారంతో ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



బాపట్ల ఎంపి నందిగం సురేష్‌తో మాట్లాడుతున్న పారిశుధ్య కార్మికులు

అమరావతి పింఛను కోసం ఎంపీకి వినతి

ప్రజాశక్తి - తుళ్లూరు:రాజధాని గ్రామాల పారిశుధ్య కార్మికులకు నెలవారీ రూ. 2,500 అమరావతి సామాజిక పెన్షన్‌ను పునరుద్ధరించాలని బాపట్ల ఎంపి నందిగం సురేష్‌కు పారిశుద్ధ కార్మికులు,రాజధాని ఏరియా పారిశుధ్య కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.రవి విజ్ఞప్తి చేశారు. రాజధాని 29 గ్రామాల్లో భూమిలేని పేదలకు ఇచ్చే అమరావతి సామాజిక పెన్షన్‌ను పారిశుధ్య కార్మికులకు ఇవ్వకుండా ప్రభుత్వం నిలిపివేసిందని, పెన్షన్‌ను తిరిగి పునరుద్ధరించేలా కృషి చేయాలని మంగళవారం ఉద్దండరాయుని పాలెంలో ఎంపిని ఆయన కార్యాలయం వద్ద కలిసి మార్చి నెల నుంచి రాజధానిలో వాలంటీర్లకు ఇస్తున్న విధంగా పారిశుధ్య కార్మికులకు కూడా అమరావతి పెన్షన్ ఇవ్వాలని కోరారు.అనంతరం రవి మాట్లాడుతూ, కార్మికుల పెన్షన్ పునరుద్దరణ విజ్ఞప్తి పై ఎంపి సానుకూలంగా స్పందించారన్నారు.పారిశుధ్య కార్మికులకు అమరావతి పెన్షన్ ఇప్పించేందుకు కృషి చేస్తానని ఎంపి చెప్పారని రవి తెలిపారు.

భజన కళాకారుడు సాంబయ్యకు సత్కారం

ప్రజాశక్తి -తెనాలిరూరల్: స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో మంగళవారం ఎన్టీఆర్ నటించిన రామదాసు చిత్రాన్ని ప్రదర్శించారు. అలాగే కళాకారుల సత్కారాల్లో భాగంగా పట్టణానికి చెందిన ప్రముఖ భజన కళాకారుడు దానబోయిన సాంబయ్యను టిడిపి నాయకులు కె. రఘు, కె.శ్రీనివాసరావు, డి.తాండవకృష్ణ, డి.చంద్రశేఖర్, ఎ. నాగు, జి.రాము సత్కరించారు.పి.పోతురాజు, డాక్టర్ ఎ.మల్లేశ్వరరావు, ఇ.శ్రీనివాసరావు, ఎస్.సాంబశివరావు, జగన్, డి.భాస్కర్, ఎం.వెంకట్, ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏటి అగ్రహారం మెయిన్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి-గుంటూరు :ఏటి అగ్రహారం మెయిన్ రోడ్డు విస్తరణ పనులు చేస్తున్న నేపధ్యంలో విపరీతమైన దుమ్ము , కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం మున్సిపల్ అడిషనల్ కమిషనర్ పి.రోజాకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపరీతమైన ట్రాఫిక్‌తో రద్దీగా ఉండే ఏటి అగ్రహారం మెయిన్ రోడ్డు పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని అన్నారు. రైల్వే అండర్ బ్రిడ్జి మార్గాన్ని శుభ్ర పరచాలని, వీధి కుక్కలతో ఎదురౌవుతున్న సమస్యలను నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని అడిషనల్ కమిషనర్ రోజా హామీ ఇచ్చారు. అభివృద్ధి వేధిక కన్వీనర్ ఎం. అక్బర్, వివి.కె సురేష్,ఎం.కోటేశ్వరరావు,సూర్యప్రకాశరావులు పాల్గొన్నారు.

కెఎల్‌యులో జర్మన్ క్లబ్ స్థాపనకు కృషి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

జర్మనీ ఫోట్స్ డామ్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రతినిధుల బృందం మంగళవారంవడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు కెఎల్‌యు ఎంహెచ్ ఎస్ డీన్ , విదేశీ సంభందాల డైరెక్టర్ డాక్టర్ ఎం.కిషోర్ బాబును కలిసి ఇరుదేశాలలో ఉన్న తమ విశ్వవిద్యాలయలలో విద్యార్థుల మార్పిడి, ఉమ్మడి పరిశోధనలు, విధ్యాభోధనలో పరస్పర సహకారం గురించి విస్తృత స్థాయిలో చర్చలు జరిపినట్లు డాక్టర్ ఎం.కిషోర్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సులర్ డాక్టర్.పార్ధసారదివర్మ, ప్రో విసి డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్ పాల్గొన్నారు.

200 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో జువారీ సిమెంట్ వారి సౌజన్యంతో సుదర్శని సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి సహకారంతో మంగళవారం ఏంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం కృష్ణవేణి ఎగ్జిబిషన్ సొసైటీ మహిళా కాలేజీలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా డ్రాప్స్, మందులు పంపిణీ చేశారు కళ్ళజోళ్ళు అవసరమైన వారికి హాస్పటల్‌కి రిఫర్ చేశారు. ముఖ్య అతిథులుగా డిస్టిక్ ట్రైనర్ (3150) అన్నే రత్న ప్రభాకర్, సోషల్ మీడియా డిస్టిక్ చైర్మన్ ఇస్నూరి అనిల్ చక్రవర్తిపాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ప్రెసిడెంట్ ఎలెక్ట్ కిరణ్ పరుచూరి, కార్యదర్శి కె. శివన్నారాయణ, ట్రెజరర్ శెట్టిరామకృష్ణ, ఆర్.రమేష్ బాబు, రవీంద్రారెడ్డి, సుకుమార్ రెడ్డి, బసివిరెడ్డి, మనోజ్, కృష్ణవేణి ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి రామారావు, జువారి సిమెంట్ గుంటూరు రీజినల్ మేనేజర్ మురళికృష్ణ, సుదర్శిని కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ టి.అనిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ ఆశ్రమానికి విరాళం

ప్రజాశక్తి -తెనాలి

స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఏఎస్ఎన్ ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలో ఉన్న మహాత్మా గాంధీ సేవా శాంతి ఆశ్రమానికి పట్టణానికి చెందిన ధూళిపాళ్ల వెంకటకృష్ణారావు రూ.50 వేల విరాళాన్ని చెక్కు రూపంలో మంగళవారం అందించారు. ఆశ్రమం నిర్వాహకులు వజ్రాల రామలింగాచారిని కలిసి విరాళాన్ని అందించి, అభినందించారు. సామాజిక సేవా దక్పథంతో చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా దాత వెంకటకష్ణారావుకు నిర్వాహకులు కతజ్ఞతలు తెలిపారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలి



మాట్లాడుతున్న జొన్న శివశంకర్ , రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని పెద్దవడ్లపూడి వద్ద నిర్మాణంలో ఉన్న హై లెవెల్ ఛానల్‌కు నీటినందించే లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిచిపోయాయని, వెంటనే నిర్మాణం పూర్తి చేసి ఖరీఫ్ నాటికి 25 వేల ఎకరాలకు సాగునీటిని అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్ డిమాండ్ చేశారు. పెదవడ్లపూడి లో నిర్మాణ దశలో ఉన్న హై లెవెల్ ఛానల్ కు నీటినందించే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నేతలు, రైతులు మంగళవారం పరిశీలించారు. జొన్న మాట్లాడుతూ ఆరేళ్లు అయినా నేటికీ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం పూర్తి కాలేదన్నారు.పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబి రెడ్డి మాట్లాడుతూ పంట కాలవలన్నీ గుర్రపు డెక్క, తూటి కాడలతో పూడిపోయి కాలువలు మరమ్మతులకు నోచుకోక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. వెంటనే కాలువలకు మరమ్మతల్లి చేపట్టి తూటి కాడ తొలగించి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబి రెడ్డి, వి. సాంబశివరావు, జిల్లా నాయకులు జొన్నల అప్పిరెడ్డి, తమ్మా ప్రసాద రెడ్డి, బ్రహ్మేశ్వర రావు, బి. అమ్మిరెడ్డి, గండికోట బాబు వర ప్రసాద్, బి. ప్రసాద్, ఎ. వెంకటరెడ్డి, కె.గోపాలరెడ్డి, జి.గోపాలరెడ్డి, సాంబిరెడ్డి పాల్గొన్నారు.

పంట కాల్వలో పూడిక తీయించాలి

తాడేపల్లి రూరల్:పచ్చని పంట పొలాలకు సాగునీరు అందించే పంట కాలువను, పూడిక తీయించి పరిరక్షించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అన్నారు. మంగళవారం ఎంటి ఎంసీ పరిధిలోని కుంచనపల్లి ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం రైతు సంఘం నాయకులతో కలిసి పంట కాల్వను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు, రైతు సంఘం మండల నాయకులు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథోత్సవం

ప్రజాశక్తి మంగళగిరి:శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం దివ్య రథోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, రాష్ట్ర ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, వైసిపి చేనేత విభాగం గుంటూరు జిల్లా అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, ఆలయ ఈవో ఏ. రామకోటి రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళగిరి రథోత్సవ కార్యక్రమానికి యాత్రికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "సగర భగీరథ యూత్ యాత్రికులకు ప్రసాదాలు పంపిణీ చేసింది. స్వచ్ఛంద సేవా సంస్థలు పులిహోర, చక్ర పొంగలి, మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. యాత్రికులకు స్థానిక గణపతి నగర్ డాక్టర్ వైయస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం యాత్రికులకు ఉచిత వైద్యసేవలు అందించారు.హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ పీ అనూష యాత్రికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు. టిడిపి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. టిడిపి నాయకులు దామర్ల రాజు, షేక్ రియాజ్, టి జానకి దేవి, గాలి పిచ్చిరెడ్డి, తోట పార్థసారథి పాల్గొన్నారు.

అన్నదానం మండపం ప్రారంభం

మంగళగిరి కొండపైన గండాలయ్య స్వామి వద్ద దాతల సహకారంతో నిర్మించిన అన్నదానం మండపం మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, రాష్ట్ర ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, దాత డి భవన్ నారాయణ, వైఎస్ఆర్సిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, ఆలయ ఈవో ఏ రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ
మహిళా దినోత్సవ
శుభాకాంక్షలు

సమస్యలను ఛేదిస్తూ...
సవాళ్ళను అధిగమిస్తూ...
సమానత్వ పోరుతో
మున్ముందుకెళదాం...
మహిళలందరికీ అంతర్జాతీయ
మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...



ఎం.నీలావతిదేవి
డివైఇఓ, పల్నాడు జిల్లా

8th MARCH

అంతర్జాతీయ
మహిళా దినోత్సవ
శుభాకాంక్షలు...

ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలి...
సమాజంలో గౌరవంగా బ్రతకాలి...
మహిళలందరి ముఖంలో
చిరునవ్వు వుండాలి...
మహిళా సాధికారితకోసం
అహర్నిశలు కష్టపడదాం...



శ్రీమతి కాండ్రు కమల
రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు,
మంగళగిరి మాజీ ఎంఎల్ఎ, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్,
మాజీ టిటిడి సభ్యురాలు, మంగళగిరి

అంతర్జాతీయ
మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

అంతర్జాతీయ
మహిళా దినోత్సవ
శుభాకాంక్షలు
March 8



వ్యవసాయ, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ
తదితర రంగాల్లో పురుషులతో ధీటుగా
పోటీపడుతూ... సమాజాభివృద్ధిలో కీలకపాత్ర
పోషిస్తున్న మహిళా లోకానికి
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

నామా ఉదయశ్రీ
ప్రముఖ న్యాయవాది, నరసరావుపేట

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో...

INTERNATIONAL WOMEN'S DAY

స్త్రీ లేకపోతే... జననం లేదు
స్త్రీ లేకపోతే... గమనం లేదు
స్త్రీ లేకపోతే... సృష్టిలో జీవం లేదు



కె.అరుణాదేవి
సి.ఎస్.డి.టి., సత్తెనపల్లి

అంతర్జాతీయ
మహిళా దినోత్సవ
శుభాకాంక్షలు
Happy Women's Day

సమస్యలను ఛేదిస్తూ...
సవాళ్ళను అధిగమిస్తూ...
సమానత్వ పోరుతో
మున్ముందుకెళదాం...
మహిళలందరికీ అంతర్జాతీయ
మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...



గడ్డం సంధ్యారాణి
సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, దాచేపల్లి

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో...

స్త్రీ లేకపోతే... జననం లేదు
స్త్రీ లేకపోతే... గమనం లేదు
స్త్రీ లేకపోతే... సృష్టిలో జీవం లేదు
స్త్రీ లేకపోతే... అసలు సృష్టే లేదు...
కంటిపాపలా కాపాడే 'స్త్రీ' మూర్తికి...
అంతర్జాతీయ మహిళా దినోత్సవ
శుభాకాంక్షలు...



టి.ప్రేమకుమారి
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎస్.సి. కార్పొరేషన్
(DSCSCS Ltd.,) పల్నాడు జిల్లా